క్లుప్తంగా

ఘన్‌పూర్ ఏసీపీగా భీమ్‌శర్మ



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన ఏసీపీగా ఆర్.భీమ్‌శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ ఏసీపీగా పనిచేస్తున్న శ్రీనివాసరావు బదిలీపై నిజామాబాద్‌కు వెళ్లగా సిరిసిల్ల నుంచి భీమ్‌శర్మ స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమవంతుగా సహకరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల్ని బాధ్యతగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

పంటలకు సాగునీరు అందించండి



చిల్పూరు: రిజర్వాయర్ల ద్వారా ఫతేపూర్ పంచాయతీ పరిధిలో పంటలకు సాగునీరు అందించి ఎండిపోకుండా చూడాలని రైతులు కోరారు. ఈ మేరకు చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి విన్నవించారు. రూప్లానాయక్, స్వామినాయక్, రాంజీ, వెంకన్న ఉన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



జనగామ: యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆలయ సూపరింటెండెంట్, ఏఈ గురువారం డీసీసీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఆహ్వానం అందించారు. వేడుకలకు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలు, జరిమానా

తరిగొప్పుల: మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై అయ్యాల శ్వేత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రం శివారు జగ్గయ్యపేటకు చెందిన గొలుసు రాజయ్య గత నెల 18వ తేదీన చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు తెలిపారు. కాగా, సదరు వ్యక్తిని గురువారం సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి వెంకట నర్సయ్య జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు.

'వరంగల్ ఎంపీ టికెట్ ఇందిరకే ఇవ్వాలి'

జఫర్‌గఢ్: వరంగల్ ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సింగపురం ఇందిరకే ఇవ్వాలని ఆ పార్టీ మండల నాయకులు మర్రి రమేష్, పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో వారు మాట్లాడారు. గత కొన్నేళ్ల నుంచి సింగపురం ఇందిరా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వివిధ హోదాల్లో పని చేయడంతో పాటు పార్టీ తరఫున నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందడం జరిగిందన్నారు. అయినా కూడ పార్టీ ఆదేశాల మేరకు నిత్యం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండడంతో పాటు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

హర్షం

దేవరుప్పుల: ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా, ప్రశాంత్ రాహీ, హేమ్ మిశ్రా, మహేష్ టిర్కి, పాండు నరోటే, విజయ్ టిర్కిల మీద నడిచిన కేసులను న్యాయస్థానం తప్పిదంగా గుర్తించి విడుదలకు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని ఉస్మానియా విశ్వవిద్యాలయ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు ఇప్ప పృథ్వీరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



రవి (ఫైల్)

జనగామ రూరల్: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కారె రవి (29) రోజుమాదిరిగా వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. అయితే మోటార్ స్టార్టర్ వద్ద విద్యుదాఘాతానికి గురై రవి మృతి చెందాడు. కాగా, అదే గ్రామానికి చెందిన సరేంద్ర కరుణాకర్.. రవి మృతదేహాన్ని చూసి కుటుంబీకులకు తెలిపాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

కొడకండ్ల: మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి



బచ్చన్నపేట: సన్మానం పొందిన మహిళలు



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్



ఆత్మ విశ్వాసంతోనే మహిళా సాధికారత



తరిగొప్పుల: ఉమెన్స్‌డే వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఉపాధిహామీ కూలీ

ఆత్మవిశ్వాసం, ధైర్యం, తెగువ వంటి లక్షణాలే మహిళా సాధికారతకు తోడ్పడుతాయని పలువురు వక్తలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



రఘునాథపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ వరలక్ష్మి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎంపీటీసీ నర్సింహులు



జనగామ రూరల్: డిగ్రీ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జాతరను విజయవంతం చేయాలి



ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: స్వయంభూ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సదుపాయాల కల్పించాలని అన్నారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'హామీలన్నీ నెరవేరుస్తున్న కాంగ్రెస్'



గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ నెరవేరుస్తుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని కోమల్లలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. ఎఫ్ఎస్‌సీ కార్డు కలిగిన వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తోందన్నారు. అర్హులైన వారికి 0 బిల్లు రాకుంటే మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత పత్రాలతో సంప్రదించాలని ఆమె సూచించారు. లైన్‌మన్ వెంకట్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది అశోక్, రవి, నాయకులు బొల్లపల్లి ఎర్ర కుమారస్వామి, బాల్నె పరుశరాములు, బొల్లపల్లి కుమారస్వామి, వల్లాల అశోక్, గట్టుమల్లు , కన్నారపు వెంకటస్వామి పాల్గొన్నారు.

సిద్ధులగుట్ట అభివృద్ధికి తోడ్పడండి

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



ఆలయ కమిటీ సభ్యులతో కొమ్మూరి

బచ్చన్నపేట: సిద్ధులగుట్ట దేవాలయ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ తోడ్పాటు అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చైర్మన్‌గా కేసిరెడ్డిపల్లికి చెందిన గాలి కృష్ణ, సభ్యులుగా గుటిపల్లి హరినాథ్, ఆలేటి సిద్ధిరాములు, జంగిటి కళ్యాణి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బైరగోని కనకయ్య, సానిక రాజు, సీల మధు, పల్లాల సత్యం, ఈర్ల శివరాములు, పోచంపల్లి శ్రీను, ఆరెళ్లె భాస్కర్, నూకల భూపాల్‌రెడ్డిలతో ఈఓ వంశీ ప్రమాణ స్వీకారం చేయించారు. అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

గ్రంథాలయానికి భవనం మంజూరు చేయండి

రఘునాథపల్లి: మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని మండల కేంద్రానికి చెందిన శాడ శ్రీనివాస్ గురువారం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. 36 గ్రామాలకు మండల కేంద్రమైన రఘునాథపల్లిలో అద్దె భవనంలో గ్రంథాలయం అరకొర వసతులతో కొనసాగుతుందన్నారు. పుస్తకాలు కూడా సరిగా లేవని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఇతర పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకొని మండల ప్రజలకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

జనగామ రూరల్: అక్రమంగా తరలిస్తున్న 211.95 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడ్‌ను బుధవారం రాత్రి జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ శివారులో అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చిన్నపెండ్యాల తాటికాయల గ్రామం నుంచి లోడ్ చేసుకొని హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులు బియ్యం లారీని పట్టుకొని జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీటీ శ్రీనివాస్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ శ్రీధర్‌రెడ్డికు అప్పజెప్పారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్ భూక్య బాల్య, తోడేటి భూగులయ్య, లారీ ఓనర్ కృష్ణలపై కేసునమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి



జఫర్‌గఢ్: యువత క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని నెహ్రూ యువకేంద్రం బ్లాక్ కోఆర్డినేటర్ నవీన్‌యాదవ్ కోరారు. నెహ్రూ యువకేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రాజు, రవి, నితిన్, రాజు పాల్గొన్నారు.

నివాళి



దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్పుల పిచ్చయ్య గురువారం మృతి చెందాడు. కాగా మృతదేహంపై పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్, రెడ్డి రాజుల రమేష్, మాసంపల్లి మహేందర్, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దామెర అనిల్, యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల అనిల్, ఉప్పుల ఉప్పలయ్య, నాయకులు చిలుకూరి చంద్రమౌళి, తోటకూరి రమేష్, పాము యాకన్న, గొడిశాల శ్రీను, భువనగిరి శ్రీను, ఎల్లప్ప పాల్గొన్నారు

వైభవంగా శివపార్వతుల కల్యాణం



స్టేషన్‌ఘన్‌పూర్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రంలోని పార్వతీ సమేత స్వయంభూ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పురోహితులు జోస్యం నాగరాజుశర్మ, ఆలయ పూజారులు రామలింగయ్య శర్మ, ప్రవీణ్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య శివపార్వతుల కల్యాణాన్ని శాస్త్రోయుక్తంగా చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చింతకుంట్ల వెంకటమ్మ, వెంకట్‌రెడ్డి స్మారకార్థం భక్తులు చింతకుంట్ల రజిత, జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సై వినయ్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులు ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గన్ను రమేష్, గౌరిశెట్టి శ్రీనివాస్, పులి రమేష్, మహంకాళి రవీందర్, కొలిపాక సతీష్, బొల్లు లక్ష్మీ, పాలకుర్తి సోమశేఖర్, గోలి శ్రీనివాస్, సిమెంట్ వెంకన్న పాల్గొన్నారు.

వీరన్నగుట్ట వద్ద హోమం



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని వీరన్నగుట్ట వద్ద గురువారం వీరభద్రుడు, భద్రకాళి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా హోమం నిర్వహించారు. వేదపండితులు ఉమానాథ్‌శర్మ ఆధ్వర్యంలో పుణ్యదంపతులు హోమంలో పాల్గొన్నారు. నేడు జరిగే మహాశివరాత్రి వేడుకల్లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్తయ్య, విగ్రహదాత కేమిడి ఐలయ్యఛాయదేవి, భక్తులు వీరయ్య, సాయిమల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరుడికి ఛత్రం సమర్పణ



ఛత్రం సమర్పిస్తున్న భక్తులు

పాలకుర్తి: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి వారికి దాతలు రూ.30 వేల విలువైన ఛత్రాన్ని మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు–సుధారాణి దంపతులు, వారి కుమారులు సోముకుమార్, రాముకుమార్ గురువారం సమర్పించారు. స్వామివారి ఉత్సవాల్లో దీనిని ఉపయోగించనున్నట్లు ఈఓ లక్ష్మీప్రసన్న తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన యామంకి రాధిక బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఖిలాషాపూర్ చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జెడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు



విద్యుత్ దీపాల వెలుగుల్లో ఘన్‌పూర్ శివాలయం

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/దేవరుప్పుల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శివాలయాలు ఆయా దేవాలయాల కమిటీలు, భక్త మండలిల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. దేవాలయాలకు సున్నం, రంగులు వేయడంతో పాటు భక్తుల సౌకర్యం కోసం చలువ పందిళ్లు వేశారు. ఆలయాలను వివిధ రంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు.



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో..



దేవరుప్పులలోని శివాలయం

సమస్యల పరిష్కారంలో ప్రతిపక్షం కీలకం



మాట్లాడుతున్న దయాకర్‌రావు

దేవరుప్పుల: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షపాత్ర కీలకంగా పోషించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశానికి తీగల దయాకర్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధనకర్త కేసీఆర్ సారథ్యంలో ఇచ్చిన హామీల కంటే రెట్టింపులో అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ ప్రజలోకి తీసుపోలేని పరిస్థితుల్లో ఆచరణలో సాధ్యంకాని హామీలతో ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నైజం మరో మూడు నెలల్లో తేలిపోతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దాట్ల యాకన్న తండ్రి యాదగిరి అనారోగ్యానికి గురికాగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో రెడ్డి కులస్తులు

నర్మెట: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు బండి రాంరెడ్డి అధ్యక్షతన గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా వైద్యం, నిరుద్యోగాలకు తోడు ఆడపిల్లల వివాహాలకు పలువురు రెడ్డి కులస్తులు ఉన్న కాస్తా భూములను అమ్ముకుని ఉపాధి కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి రూ.5వేల కోట్లతో ప్రత్యేకంగా రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని అన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో విద్యుదాఘాతానికి, విషపురుగుల కాటుకు బలైపోతున్నారని వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.. జిల్లా కార్యదర్శి ఆరుట్ల నర్సింహారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చిర్ర వెంకట్‌రెడ్డి, బండి వీరారెడ్డి, పాతూరి మధుసూధన్‌రెడ్డి, పినింటి రాజిరెడ్డి, పోగుల శ్రీనివాస్ రెడ్డి, పాతూరి శేఖర్, మాధవరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నిమ్మ రాజిరెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

స్వయంపాలనతో సృజనాత్మకత పెంపు



స్వయంపాలనలోపాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్: స్వయంపాలన కార్యక్రమాలతో విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మక పెంపొందుతుందని కాంప్లెక్స్ హెచ్ఎం ప్రవీణ్ అన్నారు. మండలంలోని నమిలిగొండ యూపీఎస్‌లో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ విద్యాబోధన చేశారు. పాఠశాల హెచ్ఎంగా ఎం.శ్రీరామ్, నోడల్ ఆఫీసర్‌గా కె.సింధు, కాంప్లెక్స్ హెచ్ఎంగా సీహెచ్.రేఖ, సీఆర్‌పీగా కె.వంశీ వ్యవహరించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం కె.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రవీణ్ మాట్లాడారు. సీఆర్‌పీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పద్మ, నీలకంఠం, కుమారస్వామి, గోపాల్‌రావు, రమేష్, శోభ, అనీస్‌ఫర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులు పద్మ, శోభను ఘనంగా సన్మానించారు.

బహిరంగ ప్రకటన

KURAPATI RAJKUMAR, S/o: Late KumaraSwamy, Age: 40, Occ: Agriculture, R/o: 2-74/2, Ramalayam veedhi, Ghanpur(Stn), Jangaon ...

SCHEDULE OF THE PROPERTY

3/4 share undivided rights, title and claims over the House property to an extent of 75.53 Sq.yards (or) 63.15 Sq.mtrs, bearing Grampanchayath H.No.2-74/2, situated at Ramalayam veedhi, Ghanpur Station (Vill), mandal & Grampanchayath, Revenue Dist Jangaon, Registration Dist Warangal & it is in the jurisdiction of the Joint Sub-Registrar, Ghanapuram and bounded by: East: House of Kurapati Sridhar, West: House of Tejavath Shankar, North: House of Puli Bhadramma, South: Grampanchayath Road.

Sd/- Y. CHANDRA RUSHI B.Sc., L.L.B

Advocate & Notary, # 1-2-273, Opp: Court, Brundavan Colony, JANGAON Town & Dist. Cell: 9848430926.